**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.25.03.2017.**

# <u>పరీక్షా కేంద్రాల వద్ద “144వ సెక్షన్” ఉత్తర్వులు</u>

ది.29.03.2017 నుండి ది.27.04.2017 వరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేంద్రీయ విధ్యాలయలోని 2 పరీక్షా కేంద్రాల నందు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (యన్.ఐ.ఓ.ఎస్) వారి సెకండరీ (క్లాస్-10) (క్లాస్-11) సంబంధించిన పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి.

పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.ఎస్.గారు కమీషనరేట్ పరిధిలో పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద ***<u>ది.29.03.2017 నుండి ది.27.04.2017 వరకు ‘144 (2) సి.ఆర్.పి.సి. సెక్షన్ ’</u>*** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

“144వ సెక్షన్” అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, ఆయుధాలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు.

-- xx --